# టిజిఎస్ ఆర్టీసీ లో కొలువుల జాతర'
# త్వరలో 3038 ఉద్యోగాల నోటిఫికేషన్



తొవ్వ ,ఏప్రిల్ 21

టి జీఎస్ ఆర్టీసీలో కొలువుల జాతర ప్రారంభమైంది. త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. తద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని వెల్లడించారు.


**తొవ్వ**

epaper.thovvanews.in

web:thovvanews.in

సోమవారం,21-04-2025

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 262 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు : 4 | వెల : 5/-


# హైదరాబాద్ లో ఎకో టౌన్ ఏర్పాటుకు రంగం సిద్ధం..
## ముఖ్యమంత్రి తో జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు .....






తొవ్వ హైదరాబాద్ ,ఏప్రిల్ 20:

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించింది. ఎకో టౌన్ ఏర్పాటుకు జపాన్ ప్రతినిధులు జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది.

ముఖ్యమంత్రి పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అధికారులతో కూడిన బృందం కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టెక్యూచి తో సమావేశమైంది. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్ ఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్సీ (పిజి ఎల్ ఎల్ సి ), నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హోల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ ఓ ఎల్ ) పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి.ఒకప్పుడు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ కజుహిసా -టెక్యూచి వివరించారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని అన్నారు.రాబాద్ %-% కిటాక్యూషు నగరాల మధ్య విమాన సర్వీస్ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో

# బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ 100 ఏండ్లు వెనక్కు
# 500 రోజులైనా 6 గ్యారెంటీలు అమలుకాలేదు.
## ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కాంగ్రెస్ విఫలం
### కేసీఆర్ మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తొవ్వ , డెస్క్ ఏప్రిల్ 20:

కేసీఆర్ మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరం అని బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ 100 ఏండ్లు వెనక్కు వెళ్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . ఆదివారం అయన అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలు కావడంతో పార్టీ కంటే తెలంగాణ రాష్ట్రానికే ఎక్కువ నష్టం జరిగిందని కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి మాటలను నమ్మలేదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్ లోపల కాంగ్రెస్కు ఒక్క సీటురాలేదని, గోషామహల్లో తమ అభ్యర్థి ఆగమాగం చేయడంతోనే అక్కడ బీజేపీ గెలిచిందన్నారు. వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 500 రోజులైనా ఒక్క పథకాన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవడం చారిత్రక అవసరం అన్నారు.అంతా నెగిటివ్ పాలిటిక్స్కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవని కేటీఆర్ ఆరోపించారు. 6 గ్యారెంటీలు అమలు చేసేందుకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీకి మాత్రం రూ.లక్షన్నర కోట్లు కేటాయిస్తామం టోందని మండిపడ్డారు. పదకొండేళ్లుగా హిందూ, ముస్లిలను మతం పేరుతో విభజించడం తప్ప నరేంద్ర మోడీ చేసిందేమీ లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై నేషనల్ హెరాల్డ్ విషయంలో కేసులు పెడితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి మాట్లాడలేదని చెప్పారు. ఇది రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునేందుకు సంకేతమా? అని ప్రశ్నించారు.

తొవ్వ వార్తలహారం

https://epaper.thovvanews.in

సోమవారం, 21-04-2025.

PAGE 5

జనరల్ న్యూస్





## కేసముద్రం మండల ప్రజల చిరకాల కల నెరవేరిన శుభ తరుణం....

## అగ్నిమాపక కేంద్రం మంజూరు -హర్ష వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు...

## ఫలించిన సీఎం సలహాదారు వేంనరేందర్ కృషి..

## అర్పణపల్లి వేం స్వగృహంలో సంబరాలు..

తొవ్వ, కేసముద్రం, ఏప్రిల్ 20: కేసముద్రం మండల ప్రజల చిరకాల నెరవేరిన శుభతరుణం.. కేసముద్రం మండల కేంద్రానికి ఎన్నో ఏళ్లుగా నిరీక్షణకు అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు



చేయాలని గత పాలకుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం మాత్రం శూన్యంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసముద్రం మండల కేంద్రానికి అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలని 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రజలు ఈ నేపథ్యంలో రాష్ట్ర సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కృషితో శనివారం అగ్నిమాపక కేంద్రాన్ని 17 మంది స్టాప్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేశారు. మండల కేంద్రానికి అంబేద్కర్ భవనానికి రూ. ఒక కోటి 50 లక్షలు, ముస్లింలకు షాదీ ఖానాకు రూ.80 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు మండలంలోని అర్పణ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డి స్వగృహంలో ఆదివారం ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి , మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి లను అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అనేక అభివృద్ధి పనులను సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ అభివృద్ధి చేయడం జరుగుతుందని, గత ప్రభుత్వం బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోక పోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, గుగులోత్ దస్రునాయక్, బండారు దయాకర్, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, ఆయుబ్ ఖాన్, పోలెపాక నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలి సంఘానికి భవన నిర్మాణం మంజూరు చేయాలి ...

### సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత.

తొవ్వ, కేసముద్రం,ఏప్రిల్ 20:

పద్మశాలి సంఘం భవన నిర్మాణం మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని అర్పణ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి స్వగృహంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మిర్యాలపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పద్మశాలి సంఘానికి భవన నిర్మాణం మంజూరు



చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు పద్మశాలి సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ కోశాధికారి బొద్దుల సురేందర్, గుల్లేపల్లి రాజేష్, రుద్ర శ్రీకాంత్, రాపాక కుమారస్వామి, ఆమంచి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి బాలజ్యోతి కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే “ దొంతి మాధవరెడ్డి”



తొవ్వ , ఖానాపురం ప్రతినిధి ,ఏప్రిల్ 20: చినరావుపేట మండలం తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలాజీ దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, రంజిత్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓర్సు తిరుపతి, ఎర్ర యాకుబ్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధాన రమేష్, తప్పెట రమేష్, మజ్జిగ రాంబాబు, తిమ్మ రాయి పహాడ్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్, మహ్మద్ ఆసిఫ్, అంబాల రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.......



**తొవ్వ , నర్సంపేట ప్రతినిధి ,ఏప్రిల్ 20:**

**నర్సంపేట పట్టణానికి చెందిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సన్నిహితుడు గోస్కుల సందీప్ నానమ్మ గోస్కుల లచ్చుమ్మ ఆదివారం మరణించడంతో . విషయాన్ని తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మహేష్ గౌడ్, ఎస్టి జిల్లా మోర్చ నాయకులు భానోత్ రమేష్, చొప్పరి రాజేష్, మిత్రులు, సన్నిహితులు, పార్టీ నాయకులు, తదితరులు వెళ్లి నివాళులర్పించడం జరిగింది.**

## నెల్లికుదురులో గ్రంథాలయ నిర్మాణం చేపట్టాలి

### రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు వినతి పత్రం

### డీఎంజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్



**తొవ్వ , నెల్లికుదురు ఏప్రిల్ 20:**

**నెల్లికుదురు మండల కేంద్రంలో గ్రంథాలయం శిథిలావస్థలో ఉందని, నూతన గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని సీనియర్ జర్నలిస్ట్,డి ఎం జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ కోరారు.ఆదివారం హనుమకొండ హరిత కావేరి హెూటల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నెల్లికుదురు మండల కేంద్రంలో దశాబ్దాల కాలంగా శాఖ గ్రంథాలయం శిథిలావస్థలో ఉన్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.రాను రాను పాఠకుల సంఖ్య తగ్గిందన్నారు వర్షాకాలం వస్తే పరిస్థితి అత్యంత దారుణమని,దేశ గతిని మార్చే పుస్తకాలు తడిసి ముద్ద అవుతున్నాయని, తక్షణమే గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని కోరారు.నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.**

మానుకోట జిల్లాలో తహసీల్దారులకు స్థానచలనం

మహబూబాబాబాద్ ,ఏప్రిల్ 20 : మహబూబాబాద్ జిల్లాలో 8 మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దారులకు స్థానచలనం కలిగిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. గార్ల తహసిల్దారుగా శారద, సీరోల్ తహసిల్దారుగా నారాయణమూర్తి, దంతాలపల్లి తహసిల్దారుగా సునీల్ కుమార్, గూడూరు తహసిల్దారుగా చంద్రశేఖర రావు, ఇనుగుర్తి తహసీల్దారుగా రవీందర్, కురవి తహసిల్దార్ గా శ్వేత నూతన తహసీల్దారులుగా నియమితులయ్యారు. కేసముద్రం తహసిల్దార్ దామోదర్ ను జిల్లా కలెక్టరేట్ కు బదిలీ చేసి, ఆయన స్థానంలో ఉప తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఎర్రయ్యను తహసిల్దార్ గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

తొవ్వ

సోమవారం
21-04-2025

## అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖర్ కుటుంబానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి లక్ష రూపాయల చెక్ అందజేత

బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 20.



బయ్యారం మండలం జీ కె పేట పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆదివారం పిఆర్ టియు ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయలు చెక్కును అందించారు. అనంతరం ఎమ్మెల్సీ గా గెలుపొంది మొట్ట మొదటి సారిగా మహబూబాబాద్ జిల్లాకు విచ్చేసిన పింగళి శ్రీపాల్ రెడ్డిని పిఆర్ టియు బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, హనుమ,ఇస్లావత్ శ్రీనివాస్,ఎలక్షన్ కోఆర్డినేటర్ రామారావు,రవి, శ్రీనివాస్,అజ్మీరా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం దండగ అన్న బిఆర్ఎస్.... పండుగ చేసి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే మురళి నాయక్

## కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించం...




తొవ్వ, నెల్లికుదురు, ఏప్రిల్ 20:

నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం దండుగ అంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయం పండుగగా చేసి చూపిస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి, ఎర్రబెల్లి గూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ లు గుండా వెంకన్న, పొనుగోటి దేవేందర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయనితెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా. ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. ప్రతి క్వింటాలకు రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారుల నుండి నివేదికలు పొందాం. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కాంటాలలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుళ్ల నరేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాకమ్మ, డైరెక్టర్లు మద్దెల సమ్మయ్య గౌడ్, బెల్లి నరసయ్య, కొయ్యేడి వెంకటేశ్వర్లు గౌడ్, కోటగిరి రమేష్ గౌడ్, గడ్డం కిరణ్ గౌడ్, కోయగూర దేవేందర్ రెడ్డి, బాలు నాయక్, సారం పెల్లి వెంకటరెడ్డి, ఎల్లమ్మ, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా నేత నాయని సత్యపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, ఏ ఈ ఓ రాంపల్లి చందనగౌడ్, సీఈవోలు పులి సుభాష్, కత్తుల వెంకన్న, గడ్డం వెంకన్న గౌడ్, ఆయా గ్రామాల నేతలు కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ సభలను గ్రామ గ్రామాన జరపండి.
## -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు.



బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 20.

భారతదేశంలో రివిజనిస్టు నయా రివిజనిస్టు విధానాలను తుత్తునియలు చేసి విప్లవ పందా ను ఆవిష్కరించుకున్న రోజు ఏప్రిల్ 22 దీర్ఘ కాలిక ప్రజాయుద్ధ పందా ద్వారా మాత్రమే భారతదేశ నవ సమాజావిముక్తికి మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ స్ఫూర్తితో ప్రజాయుద్ధ పందా మార్గంలో వేల కొలది విప్లవ యోధులు, వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారి ఆశయ సాధన కోసం ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశంలో ఆర్థిక. రాజకీయ. సామాజిక సాంఘికసాంస్కృతిక అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. దేశంలో హిందుత్వ మతోన్మాదం పేరిట మరణ హోమం సృష్టిస్తు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపద ను కార్పొరేట్లకు. ఆదాన్ని. అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడంలో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల ప్రజలను గ్రామాలను ఖాళీ చేయిస్తూ అమాయక ఆదివాసీలను అన్యాయంగా చంపుతున్నారని అన్నారు. ఇలాంటి స్థితిలో దేశంలోని విప్లకారులందరూ ఐక్యంగా ప్రజాయుద్ధపంద మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకతను గుర్తించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### వక్ఫ్ చట్ట సవరణ-2025 జన జాగరణ అభియాన్
## పేదల హక్కులు, పేదలకే దక్కుతాయి

బయ్యారం,తోవ్వ,ఏప్రిల్ 20.



వక్ఫ్ చట్టం పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొంతమంది మైసూర్ మైనార్టీ వర్గాలు తప్పు పట్టడాన్ని వ్యతిరేకిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోజిల్లా కార్యశాల,కృతుంగా రెస్టారెంట్, వేదికగా కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో -వక్ఫ్ ఆమ్మెన్మెంట్ బిల్ -2025 జన జాగరణ కార్యశాలలో సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మౌనిక సుంకర మాట్లాడుతూ దేశంలో రైల్వేకు లేని ఆస్తులు ఒక కమ్యూనిటీ వర్గానికి 9 లక్షల ఎకరాలు ఎట్లా కలిగి ఉంటారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలను మభ్యపెడుతూ,చీకటి ప్రదేశంలో చట్టాలను తెచ్చి వారి చుట్టాలుగా మలుచుకున్నారని దీనిని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ వక్ఫు చట్టాన్ని వ్యతిరేకిస్తూ చట్టం తెచ్చిందని దీనిని ప్రజలు గమనించాలని కొంతమంది గుత్తేదారులు అధిపత్యంలో వేల లక్షల ఎకరాలు ఎలా కలిగి ఉంటారని ఆ చట్టంపై గతంలో అనేక విమర్శలు ఉన్న నేపథ్యంలో ఈ చట్టాన్ని సవరణ చేయడం జరిగిందని ప్రజలను దీనిని అర్థం చేసుకొని వక్ష చట్ట సవరణ చట్టం ఆమోదం తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం అధ్యక్షులు న్యాయం శ్రీనివాస్,నాయకులు తుమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలి




### ఆశ్రమ పాఠశాలలో పోలీసు కానిస్టేబుల్ ల ఇస్తారాజ్యాన్ని అరికట్టాలి

**జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం**

**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్**

తొవ్వ ,ప్రతినిధి ,ఏప్రిల్ 19:

మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ అన్నారు .ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని మహబూబాబాద్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గతంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పి ఓ ఏటూరునాగారం పిఓ భద్రాచలం దృష్టికి తీసుకువెళ్లిన కూడా హాస్టల్ వార్డెన్ అనిత పై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు . చర్యలు తీసుకోకపోగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ అనితను రక్షించడానికి ప్రయత్నం చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి, లంచాల మాయలో పడకుండా సదరు వార్డెన్ అనిత పై చర్యలు తీసుకొని 24 గంటల లోపల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో పోలీసు కానిస్టేబుల్ ల అరాచకాలను అరికట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల

# ఇంద్రవెల్లి అమరుల ఆశయం కోసం పోరాడుదాం

## గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు

## గుగులోత్ కిషన్ నాయక్

తొవ్వ ,మహబూబాబాద్ ,ఏప్రిల్ 21:
ఇంద్రవెల్లి అమరుల ఆశయం కోసం పోరాడుదామని గిరిజన సామాజిక



చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళులు అర్పిస్తూ కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు . ఈ సందర్భంగా గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ 1981 సంవత్సరంలో ఇంద్రవెల్లి గ్రామంలో ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములకు, అటవీ, అటవీ ఉత్పత్తులపై హక్కులు కల్పించాలని, ఆదివాసి ప్రాంతంలోకి వలస వచ్చిన వడ్డీ వ్యాపారవేత్తల అరాచకాలు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని గిరిజన రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న తలపెట్టిన భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివస్తున్న అమాయక ఆదివాసి గొండు రైతు కూలీలపై 144 సెక్షన్ విధించి బుల్లెట్ల వర్షం కురిపించటం తో దాదాపుగా 20 మంది దాకా మరణించటమే కాక వందలాది మంది గాయాల పాలైనారు. ఈ ఘటన స్వాతంత్ర పోరాట జలియన్ వాల బాగ్ సంఘటనను గుర్తు చేస్తుందన్నారు. నేటికీ ఆదివాసి ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ఖనిజా, వృక్ష సంపదపై కన్నేసి పెట్టుబడి దారి సామ్రాజ్యవాద వ్యవస్థలు అయినటువంటి జిందాల్, ఆదాని టాటా కంపెనీలకు ఈ సంపదను కట్టు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసులపై ఎన్కౌంటర్లతో మరణ హెూమాన్ని సృష్టిస్తున్నారని దుయ్యపడ్డారు. ఇప్పటికైనా ఆదివాసి, గిరిజనులు, దళితులపై జరుగుతున్న అరాచకాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమింప చేసుకోవాలని లేని పక్షంలో ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యకమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ హరి నాయక్, ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర నాయకులు వట్టం భాగ్యమ్మ, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, ప్రధాన కార్యదర్శి చైతన్య, పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు, కేవీపీఎస్ జిల్లా నాయకులు కుర్ర మహేష్, న్యాయవాది వాసం ఆనంద్ కుమార్, ఏటీఎఫ్ రాష్ట్ర నాయకులు మూతి బద్రి తదితరులు పాల్గొన్నారు.


తొవ్వ
సోమవారం
21-04-2025







# "రజతోత్సవ వేళా "మానుకోటలో "గులాబీ లో విబేధాలు"

## జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్ తీరుపై మండిపడ్డ ,ఎమ్మెల్సీ "తక్కెళ్లపల్లి "

## పార్టీ అధినేత సమన్వయం చేసుకుపోవాలని ఆదేశించిన భేఖాతర్ చేస్తున్నారంట...

## ఇలా అయితే ఎలా అంటూ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ హాట్ కామెంట్స్

తొవ్వ , మహబూబాబాద్ ,ఏప్రిల్ 20:



తెలంగాణ రాష్ట్రం లో గులాబీ రజతోత్సవం తో పార్టీ పూర్వ వైభవం రావాలని నాయకులకు అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తూ ప్రతి నియోజకవర్గం లో సన్నాహక సమావేశాలు మాజీ మంత్రులకు జిల్లా బాధ్యతలు ఇచ్చి నాయకులను కలుపుకొని మీటింగ్ గ్రాండ్ సక్సెస్ చేయాలనీ చూస్తున్న తరుణం లో మానుకోట జిల్లా గులాబీ పార్టీలో విబేధాలు పొడసూపుతున్నాయ్ పార్టీ మీటింగ్ ఇంచార్జ్ సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ రవీందర్ ని కనీసం పట్టిన్చుకోవడం లేదని సాక్షాత్ ఎమ్మెల్సీ ఆదివారం మీడియా ఎదుట తన గళం వినిపించారు మాజీ మంత్రి తీరు పార్టీ నష్టపోయేవిధంగా ఉందని అన్నారు తాను ఒక ఎమ్మెల్సీ అని మాజీమంత్రి సత్యవతి కి సమన్వయబాధ్యత అప్పగిస్తే నాకే ఇంతవరకు ఒక్క పోన్ కూడా చేయలేదన్నారు .!!అదేవిధంగా ఉద్యమ ఆవిర్భావం నుంచి వున్నవాణ్ణే అన్ని



## మహబూబాబాద్ ఏపీ ముఖ్యంమత్రి జన్మదిన వేడుకలు





తొవ్వ ,మహబూబాబాద్ ఏప్రిల్ 20
మహబూబాబాద్ లో ఘనంగా ఆంద్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు.ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు కొండపల్లి రామచందర్ రావు, ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి ఆసుపత్రులలో పండ్లుపంపిణీ, చేశారు చంద్రబాబు నిండు నూరేళ్ళు జీవించాలని సర్వమత ప్రార్థణలుచేశారు ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత

## ఎమ్మెల్సీ కవిత కు ఎంపీ వద్దిరాజు స్వాగతం

తొవ్వ ,ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20బీ(సాధుల పూర్ణచందర్ ):



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం ఖమ్మం జిల్లా లో పర్యటించారు రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన బి ఆర్ ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి హాజరై నేతలకు దిశా నిర్దేశం చేశారు ,అందులో భాగంగా ఎంపీ వద్దిరాజు నివాసానికి విచ్చేసిన కవిత కు బొకే ఇచ్చి స్వాగతం పలికారు అనంతరం వద్దిరాజు నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన మొసలను ప్రజలను ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందన్నారు ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష కేసీఆర్ అని ఆయన నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం సంతరించుకోబోతుందని ఈ నెల 27 న హనంకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ వేడుకలకు తరలి రావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా